# ఆంధ్రభూమి వివిధవ్యాసావళి

16-12 1962 ఆదివారం


# కృష్ణాగోదావరినదీజలాలపంపిణీ సమస్య - దాని పూర్వ చరిత్ర

రచన:

శ్రీ తెన్నేటి విశ్వనాథం

[యం. ఎల్. ఎ.]

కృష్ణా. గోదావరి నదీజలాల వివాదాన్ని గురించి గుల్హాతీ కమిషన్ రిపోర్టు అధికార రీత్యా ఇంకో ప్రచురణ కాలేదు. ప్రస్తుత అత్యవసర పరిస్థితి దృష్ట్యా రిపోర్టుపై చర్య వాయిదా వేయబడవలసిందనిఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం. ప్రజానీకము యొక్క అభిప్రాయం అందరకూ తెలిసినదే. ఐనా నదీజలాల పంపకం సమస్యను గురించి పూర్వ విశేషాలు, చరిత్ర ఆంధ్రప్రజలు తెలుసుకొనుట అవసరం. అనే ఉద్దేశ్యంతో శ్రీ తెన్నేటి విశ్వనాథం. యం. యల్. ఎ. వ్రాసిన యీ వ్యాసం పత్రికలకు అందజేయబడుతోంది.

స్వాతంత్ర్యం రాక పూర్వం గవర్నమెంటు ఆఫ్ ఇండియా చట్టంలోకూడా రెండు, మూడు రాష్ట్రాల గుండా ఏదైనా నది ప్రవహిస్తూంటే, దాని నీరు వాడుకోవడంలో తగాయి దావస్తే ఎలా గు పరిష్కారం చేసుకోవాలో వ్రాసిఉండేది. తగాయిదావస్తే వైస్రాయికి ఫిర్యాదు. దానిపైని ఒకరిని ఆ పేరు పని నిమిత్తే ఇవ్వమనడం దానిపైని - వైస్రాయిగారు తీర్పుచెప్పడం అని దాని పద్ధతి. తప్పట మన ఇంటర్ స్టేట్ రివర్ వాటర్స్ డిస్ప్యూట్స్ ఆక్ట్, 1956 ప్రకారము కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు, ఫిర్యాదుపైని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తికి కేసులు అప్పజెప్పడం దానిపైని వారు సుప్రీం కోర్టు అడ్డినిగానీ, హైకోర్టు అడ్డినిగానీ, ఒక ట్రిబ్యునల్ గా నియామకం చేయడం, ఆ డిక్రీ బ్యునల్ కేసు మామూలు పద్ధతిని విచారించి తీర్పు చెప్పడము దానిని యథాతథము కేంద్ర ప్రభుత్వము అమలు చేయవలసిన విధాయకము అనే క్రమముతో వ్రాసి ఉన్నది.

### ఒడంబడిక సమావేశం

స్వాతంత్ర్యం రాగానే ముఖ్యావసరమయిన అధికోత్పత్తి దృష్ట్యా గోదావరి, కృష్ణా నీరు ఎలాగు ఉపయోగించాలి, ప్లానులో ఏ నీటి పారుదలలు చేర్చాలి అన్న విషయం నిర్ధారణ చేసుకొనేందుకు 1951లో అంతర్ రాష్ట్రీయ సమావేశము ఒకటి ప్లానింగ్ కమిషన్ ఆధ్వర్యాన జరిగింది. బొంబాయి, మధ్యప్రదేశ్, మైసూరు, హైదరాబాదు సెన్నరాష్ట్రం, దీనికి సంబంధించిన మంత్రులు కేంద్ర ప్రభుత్వ మంత్రి శ్రీ గాడ్గిల్ వివిధ రాష్ట్రాలనుంచి దీనికి సంబంధించిన ఇంజనీర్లూ ప్లానింగ్ కమిషనుకు సలహా ఇచ్చే కేంద్ర జలవిద్యుత్ సంఘం వారూ హాజరయినారు. ఇది జూలై 1951 నాటి ముచ్చట.

### పరిశీలనాంశాలు

గోదావరి, కృష్ణా నదుల నీరు ఏ విధంగా వినియోగించుకోవలెనో అన్నది నిర్ధారణ చేయుట ఆ సమావేశంముఖ్యోద్దేశం అనిన్నీ. దానినిబట్టి ప్లానులో చేర్చవలసిన పారుదలకట్టల యొక్క మంచి చెడ్డలు తెలుసుకొనుటకు వీలవుతుందని సభాధ్యక్షులైన శ్రీ వి. టి. కృష్ణమాచారిగారు సమావేశారంభవాక్యాలుగా చెప్పారు. పై నిర్ణయానికి రావడానికి వారిదృష్టిలో ఉంచుకోవలసిన విషయాలు యీ దిగువ ప్రకారం నిర్వచన చేశారు

1. అదివరకు 50 సంవత్సరముల క్రింద నుండి ఆలోచిస్తున్న సమస్య, భారత దేశమునకు కావలసిన అధిక ఆహారోత్పత్తి అతి తొందరగ, అతి పొదుపుగ చేసే పథకం నిర్ణయించాల్సిన సమస్య- ఆదిమయిన ఉత్పత్తివల్లగాని ఆహారధాన్యాభావం మరియొకవిధంగా పరిష్కారం కానేరదు.

2. బొంబాయి ప్రభుత్వం విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి అడిగిన నీరు నిర్ణయించుట.

3. వెనకబడిన ప్రాంతాల అభివృద్ధిని పెంపొందించడం.

అన్ని ప్రాంతాలకు న్యాయమయినది. ఆచరణ యోగ్యమయినది జన పథకం యీ సమావేశంలో నిర్ణయం కాగలదని ఆశిస్తున్నామని కూడాపారు తెప్పారు.

దీనిపైని నదులలోగల నీరు వెనుకబడిన ప్రాంతాలకు ఎంత హెచ్చు ఇవ్వాలి, బొంబాయికి విద్యుచ్ఛక్తి ఎంత నీరు వళ్ళిమ కనుమలనుండిమళ్లించి కొరకు ఇవ్వవచ్చునూ, ఇస్తే ఎంత? వాడిననీరు తిరిగి నదీప్రవాహంలో ఎంత నీరు ఉత్పత్తి అవుతుంది. మొదలుగాగల విషయములపై చర్చ సాగిన తరువాత, చర్చలో చెప్పిన అంశాలను దృష్టిలో వుంచుకుని వివిధ ఇంజనీర్లు ప్రత్యేకముగ ఒక ఏర్పాటు లిఖితంగా సమావేశానికి అందజేయాలని చెప్పారు. మధ్యప్రదేశ్ చెన్నరాష్ట్రం, హైదరాబాదు, బొంబాయి, రాష్ట్ర ప్రతినిధులు ఒక "17 సంవత్సరముల పథకము"లో తమ తమ ప్రాజెక్టులు కూడా సమావేశానికి దాఖలు చేశారు. మైసూరుముఖ్యమంత్రి తుంగభద్రలో ఇదివరకు మైసూరుకు గల వాటా తగ్గకూడదని చెప్పారు.

### ఏర్పాట్లు

ఇంత అయిన తరువాత, ఇంజనీర్లు సమావేశమై అన్ని విషయాలూ చూచుకొని ఏకగ్రీవంగా గోదావరినీటి పంపక విషయాన్ని కృష్ణానీటి పంపక విషయాన్నిగూర్చి రెండు భాగాలుగా ఏర్పాటు చేసి సమావేశమునకు సమర్పించారు. ఆ నివేదికను వాక్య వాక్యము క్రమంగా చదివి సమావేశం ఆమోదించింది చివరకు శ్రీ గాడ్గిల్ మహారాష్ట్రకు మరికొంచెం వాటా హెచ్చు అడిగారు. సరే అని వాలుగు శాతం హెచ్చు ఇచ్చారు. యాపన్నంది ఏకగ్రీవంగా అంగీకారమై ఆ వ్రాసిన ఏర్పాటు అంతర్ రాష్ట్ర ఒడంబడికగా ప్లానింగ్ కమీషనువారిచ్చిన పంచాయితీ తీర్పుగ పుట్టింది. తరువాత అన్ని ప్రభుత్వాలు, ప్రాతమూలకంగా అంగీకరించినట్లు తెలియ చేశాయి. మైసూరు మాత్రం ఒక్కతుంగభద్రతోనే సంబంధం ఉందికాబట్టి ప్రత్యేకముగఅంగీకారంగానీ అంగీకారంగానీ అప్పటికి మట్టుకు తెలియ జేయలేదు. కాని తరువాత ఉత్తర ప్రత్యుత్తరాలలో ఆ ఒడంబడికను పునస్కరించుకునే వ్యవహరించినది. గోదావరికిరు రాష్ట్రాలడిగిన దానికి లోటాలోటిగానరిపోయినదనిన్నీ కృష్ణా నీరు అడిగినదానిలో సగమే ఉండటం వల్ల వాటాలు సగానికి సగం చేయడ నుయినదని ఇంజనీర్లు గమనించి ఆ విధంగానే ఏర్పాట్లు చేశారు.

### ఒడంబడికి వివరాలు

కృష్ణానదిలో: మొత్తం నీరు 1715 యూనిట్లు. 1 యూనిట్ - 1000 మిలియన్ ఘనపుటడుగులు. ప్రస్తుతం వాడుకలో ఉన్ననీరు (కడుతున్న ప్రాజెక్టులతో సహా) బొంబాయి-176 యూనిట్లూ, హైదరాబాదు - 180 యూనిట్లూ, మైసూర్ -98.5యూనిట్లూ మద్రాస్ -290.0 యూనిట్లూ, మొత్తం 744.5 యూనిట్లూ.

ఇటుపైని వాడుకకు మిగిలేనీరు - 1715-744.5-970.5 (అనగా సుమారు తెయ్యి యూనిట్లు.)

దీనిలో రాష్ట్రములకు ఈ విధంగా వాటాలు ఏర్పాట్లు కాబడ్డాయి.

బొంబాయి-249,(20శాతం) హైదరాబాదు-280 (28శాతం) మద్రాసు-470 (47శాతం) మైసూరు-10, (10శాతం) తాత్కాలికం.

ఒకవేళ ఆమకున్న దానికన్న నీరు ఎక్కువగా ఉంటే, ఆ అదనపు నీటిని యీదిగువ విధంగా వాడుకునేందుకు ఏర్పాటు చేయండి:-

బొంబాయి-30 శాతం, హైదరాబాదు-30 శాతం, మైసూరు- 1 శాతం సెన్నపట్టణం-39 శాతం, బొంబాయికి విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి 91.5 యూనిట్లకు మించకుండా నీరు ఇవ్వడమైనది,

గోదావరినదికి సంబంధించినంతవరకు యీ క్రింది ఏర్పాట్లు అంగీకరింపబడ్డాయి:-

మొత్తం ఉన్ననీరు-2,500యూనిట్లు ప్రస్తుతం వాడుక. (కడుతున్న ప్రాజెక్టులతో సహా) బొంబాయి - 57 యూనిట్లూ, హైదరాబాదు - 208 యూనిట్లూ, మద్రాస్-300యూనిట్లూ మధ్యప్రదేశ్-30 యూనిట్లూ, మొత్తం -597 యూనిట్లు మిగులు - 2,500 - 597-1,905 యూనిట్లు.

దీని పంపకానికి ఏర్పాట్లుయీవిధంగ

(మిగతా 4వ పేజీలో)

రాష్ట్రంలో మత్స్య పరిశ్రమను ఆధునిక పద్ధతులలో అభివృద్ధిపరచే పథకంలో భాగంగా కాకినాడ బోటు యార్డులో తయారవుతున్న ఆధునిక బోట్లు.

# ప్రజాస్వామ్య రక్షణకు చైనాతో పోరు తప్పనిసరి

రచన:

శ్రీ యం. చలపతిరావు

1940 వ సంవత్సరపు వేసవి మధ్యలో అర్జెంటీనా- కవుబు పద్ధతిపై అమెరికాచేసిన నవాయానికి చర్చిల్ హృదయపూర్వకమైన కృతజ్ఞత తెలుపుతూ ఏ జాతి చరిత్రలోనైనా, అది అత్యంత పౌరాణికమైన సంఘటనన్నారు. భారత దేశం యీ నాడు అనేక దేశాల పౌరాణికాన్ని చూరగొంటున్నది.

శ్రీ పటేలమన్ నాయకత్వాన ఢిల్లీ వచ్చిన అమెరికన్ ప్రతినిధి వర్గానికీ, శ్రీ శాండిస్ నాయకత్వాన ఢిల్లీ వచ్చిన బ్రిటిను ప్రతినిధి వర్గానికీ, బ్రిటను అతి విషమ పరిస్థితిలో వున్నప్పుడు శ్రీ హారీ హాప్ కిన్సును లండన్ లోయిచ్చినటువంటి ఉద్వేగపూరితమైన స్వాగతం యివ్వబడినది. ఆ రెండు ప్రతినిధివర్గాలు తమ కార్యక్రమాలపాలను పూర్తిచేశాయి.

### ఆయుధ సహాయంవల్ల భారతదేశ విధానం మారదు

భారతదేశ వాస్తవిక అవసరాలను తెలుసుకోడానికి వచ్చిన ప్రతినిధి వర్గాలు అవి. ప్రస్తుత పరిస్థితికి సంబంధించిన అన్ని అంశాలనూ వారు చర్చించారు. ఖండాంతర వేధుల వినియోగం, విమాన దాడుల ప్రవక్తి ఆ చర్చలలో రానేలేదు. అమెరికా, బ్రిటనులు అంగీకార లేఖలను పరస్పరం అందచేసుకున్నట్లే బ్రిటను, భారత దేశాలు కూడా ఆయుధ సహాయం గురించి అట్టి లేఖలు అందచేసుకున్నాయి. ఈ ఆయుధ సహాయం, ఉచితంగా, ఎట్టి షరతులు లేకుండా జరుగుతున్నది. భారత దేశం యొక్క విధానంగాని, ప్రయోజనాలు గాని అందువల్ల మారవు. తన యిష్టమొచ్చినంత వరకూ లేక పుపయోగం వున్నంత వరకూ తటస్థంగా వుండటానికి భారత దేశానికి ఎట్టి అడ్డంకీలేదు. రాజకీయ షరతులూ లేవు. ఆర్థిక బాధ్యతలూ లేవు. అద్దె - కవుబు పద్ధతిపై యీ సహాయం జరుగుతున్నది.

సైనిక ప్రవీణుల మధ్య అత్యున్నత స్థాయిలో సంభాషణలు సాగాయి. అమెరికా ప్రతినిధివర్గానికి చెందిన జనరలు పాల్ ఆడమ్స్‌కు ఇటలీ, కొరియాలలో యుద్ధారంగానుభవంవున్నందున భారత సైనికుల యుద్ధశక్తి తెలుసు. ఆయన భారత సైనికులను ప్రశంసించారు. బ్రిటిషు సైనిక ప్రధాని జనరల్ హాల్‌కు వివిధరకాల ప్రదేశాలు తెలుసు. లడఖ్, ఈశాన్య సరిహద్దు ప్రాంతంలోని యుద్ధం యొక్క స్వభావం ఈ సైనిక ప్రతినిధులు తెలుసుకున్నారు. భారతదేశం నిర్వహించవలసిన యుద్ధానికి పరకమైన ఆయుధాలు కావాలో వారు అర్థం చేసుకున్నారు. అత్యుత్తన్నత పర్వత ప్రాంతంలోనూ, దట్టమైన అడవులలోనూ, రోడ్లు, యిరుకు కాకపోకల పాకత్వాలు లేని ప్రాంతంలో సాగే యుద్ధం అది. మన సైనికులకు విమానాలద్వారా పరుసులు సరఫరా చేయవలసివున్నది. త్వరలోనే గెరిల్లా యుద్ధం ప్రారంభించవచ్చు. యుద్ధ పోరాట శక్తితో భారత సైనికులు ప్రపంచంలోని ఏదేశ సైనికులకు తీసిపోరు. వారికి అవసరమైన ఆయుధాలు యివ్వండి. వారు తమ కర్తవ్యాన్ని నిర్వహిస్తారు.

సైనిక కలాపాల నిర్వహణ బాధ్యత భారతదేశానిదే ఎప్పుడు ఏవిధంగా పోరాడవల్సిందీ భారతదేశమే నిర్ణయించుకోవాలి. ఈ స్వేచ్ఛ ఎల్లకాలం పరిమితంగా వుండక పోవచ్చు. యుద్ధ విస్తరణ. యుద్ధ స్వభావం చైనామీద ఆధారపడి ఉన్నాయి. విస్తరించిన యుద్ధకలాపంలో వ్యూహం ఎత్తులు మనకు లభించే ఆయుధాలపైనా లేక మనం వృద్ధిచేసే ఆయుధాలపైనా మనంకోరే, స్వీకరించే సలహాపైనా ఆధారపడివుంటాయి.

### ఆయుధసహాయాన్ని భారతదేశం దుర్వినియోగం చేయదు

అది మొదటి దశ. మిత్రులమధ్య సంప్రదింపులు, సమన్వయాలవంటి చిక్కు సమస్యలున్నాయి. బ్రిటను అమెరికాలు భారతదేశ రక్షణ విషయంలోనేగాక ఈ ప్రాంతపు రక్షణపట్ల కూడా ఆసక్తి కలిగివున్నాయి. భారత దేశం స్వీకరించిన ఆయుధ సహాయం నిస్వతంత్రత్వం కోసమే పుపయోగిస్తుందిగ్నా దుర్వినియోగం చేయదన్న నమ్మకం వున్నది. దానిని జాగానే వినియోగిస్తుంది. దానిని పుపయోగించే బాధ్యత భారత దేశానిదే.

భారతదేశం స్వయంగా ఆయుధాలనుకూడా వృద్ధిచేయవలసి వున్నది. దేశంలోని ప్రయోగ కేంద్రాలను పరిశ్రమలను జాగా పుపయోగించుకోవాలి. ఉత్తరోత్తరా తనకు అవసరమైన ఆయుధాలన్నింటినీ తానేఉత్పత్తి చేసుకోవాలి.

పర్యటను అమెరికాలు స్వయంగా పరిస్థితినిచూచి ఒక నిర్ణయానికి వచ్చాయి. భారతదేశానికి చేసిన ఆయుధ సహాయం దుర్వినియోగం చేయదన్న నిర్ణయానికి ఆ దేశాలు రెండూ వస్తే పాకిస్తాన్ ఫిర్యాదు చేసే అవకాశమున్నది. ఈ ప్రాంతపు రక్షణకు భారత, పాకిస్తాన్ లమధ్య సహకారం అవసరం. చైనానుంచి రక్షణకు అది మరీముఖ్యం. బ్రిటను అమెరికాలు భారతదేశానికి సహాయంచేసే స్వేచ్ఛను వుంచుకుంటూ ఇండియా, పాకిస్తాన్ లమధ్య సన్నిహితత్వంబోసం ప్రయత్నం చేశాయి భారతదేశం ఎల్లప్పుడూ అందుకు సిద్ధమే. ఆ రెండు దేశాలు పాకిస్తాన్‌ను కూడా అందుకు అంగీకరింపచేసినట్లు కన్పిస్తుంది.

అపరిష్కృతంగావున్న వివాదాంశాలను పరిష్కరించుకోడానికి కొత్త ప్రయత్నం జరగాలని భారత ప్రధాన మంత్రి, పాకిస్తాన్ అధ్యక్షుడుఅయూబ్ ఖానులమధ్య కుదిరిన ఒప్పందం వాస్తవానికి సమైనది. ఇండియా, పాకిస్తానులు రెండూ అందుకుహద్దూ మోజాలు తెలియజేశాయి. భారతదేశానికి పశ్చిమ రాజ్యాలు ఆయుధ సహాయం పాకంగా అయూబ్ ఖానును విమర్శించిన పాకిస్తాన్ నాయకులకు కంటిసాక్షి మిగిలింది పాకిస్తాన్ యొక్క విదేశాంగ విధానం భారతదేశం మిత్రత్వ ప్రాతిపదికపై రూపొందాలి.

### సామరస్యంతో కూడిన దృక్పథం

కాశ్మీరు విషయంలో ఎట్టి ప్రతిపాదనలు వచ్చేదీ చెప్పడం కష్టం. జన వాక్య సేకరణ సంగతి ఎత్తదానికే వీలులేదు. పాకిస్తాన్ తరుణంలో షరతులను పాటించకపోవడంవల్ల దానికి కాలదోషం పట్టింది. స్వేచ్ఛగానూ న్యాయంగా మా, జన వాక్య సేకరణ జరిగే అవకాశమే లేదు. భారతదేశం యొక్క విపత్కర పరిస్థితిని పాకిస్తాన్ అవకాశంగా వినియోగించుకోడానికి వీలులేదు. స్థిరపడిపోయినవాటిని కదిలించడానికి వీలులేదు. నిర్ణయాలు బలవంతాన రుద్దడానికి అంతకంటె వీలులేదు. పాకిస్తాన్ మతంపేరిట విజ్ఞప్తులు చేస్తుంది. ఇండియాకి పాకిస్తాన్‌మధ్య ఒప్పందంకుదరడం కష్టమే అయినా సద్భావ సామరస్య సాధనా దృక్పథం సుసాధ్యమే.

(మిగతా వచ్చే ఆదివారం)

చైతన్య స్రవంతి:

# సడలే సత్యాలు

వి. ఎస్. రమాదేవి

ఎంతో దిగులుగాఉంది .... మనసు బాధతో మెలికలు తిరుగుతోంది.... చుట్టూ అంతా చీకటి....ఎంత వెతికినా ఆవేదన...ప్రపంచమంతాబాధామయం. నవ్వులు, ఆనందం,సంతోషం, పై మెరుగులు, పూతలు మాత్రమేనా!....ఈ పై పూతను తొలగించి లోతుకిచూస్తే బ్రతుకు బూటకమనిపిస్తోంది.....రోత పుడుతోంది,ఒక్కొక్కసారి .ఈబ్రతుకుని ఓర్పుతో ఎదుర్కోగలిగేశక్తి ఒక్క ప్రేమకు మాత్రమే ఉందేమోకదూ! కళ్ళల్లో కుండపోతగా వర్షించబోయే కారుమబ్బులు-కళ్లకోనంచిరునవ్వుమెఱపులు; గుండెల్లోప గలబోయే అగ్నిపర్వతం పెదవులపై అమృతపు చిరునుకులు. నవ్వుల జిలుగులు-ఈ సమయం సాధిస్తే ప్రపంచాన్నంతా ఎంత అందంగా, హాయిగా ఎదుర్కోవచ్చు!....

బుద్ధుడిని వెళ్ళి కౌగలించుకోవాలనివుంది. నాపై ప్రతుకుల్ని, బ్రతుకు బాధను ఎంత తుచ్ఛంగా కీర్తించేసుకున్నాడు!....ప్రేమపోరని కప్పి వాటిని వేదదీర్చగలిగితే....ఎక్కడినుంచి తేవాలి ఈ ముసుసుని....హాలాహలంలో అమృతం పుట్టినట్లు బాధలోనుంచే పుడుతుంచాప్రేమ....ఎలావుంటుంచ్రేమ.... ఎలా చూపాలి....బుద్ధుడి అరమోడ్పు కన్నులలోని చల్లని చిరునవ్వు వెన్నెలలా ఉంటుంచ్రేమ....చిరునవ్వు వెన్నెల వెనుక కన్నీటి వెల్లువలా.... అందుకా బుద్ధుడంత ఆక్రోశించాడు.... "ఇన్నాలేకుండా చేసుకోవాలి.... ప్రతి కంతా బాధామయం.... ఇదంతా భ్రాంతి. అంతాశూన్యం" అన్న దిందుకేనా!

ఎక్కడున్నాడీ బుద్ధుడిప్పుడు!.... మేల్కొన్న ప్రతిజీవిలోను ఏదోక్షణం ఈ బుద్ధుడుద్భవిస్తాడా! నేదదీరుస్తాడా! ఎంత ఆర్తుడిలా, దగ్గరగా అనిపిస్తాడనుకున్నావ్!.... బుద్ధుడొక జ్యోతికదూ! తన్నుతాను కాల్చుకొని దివ్యజ్యోతిలా నిలచిపోయాడుకదూ ఈజీవకోటికి దోవ చూపడానికి!

* * *

జీవితం ఎంత చిత్రమైంది! ఒక క్షణం సముద్ర కెరటంలా ఎగిసివడుతుంది. మరుక్షణం "ఊనిలా కూరుకుపోతుంది. ఈ క్షణం మెరుపులా మెరుస్తుంది.క్షణం కాటుకలా చీకటిపులుముకుంటుంది. ఒక్కక్షణం అగ్నిపర్వతంలా బ్రద్దలవుతుంది. మరోక్షణం పాలవెన్నెలలా చల్లబడుతుంది ....

అన్ని క్షణాల్ని గుర్తించడానికి, అనుభవించడానికి గొప్పతనమున్నకాలాలేమోకదూ!.... కాని హృదయ ఫలకంమీద,మనస్సుతెరపైన ఈ క్షణక్షణానికి మారే భంగిమల్నీ నీడలా వదిలిపోతూ ఉంటే; మిగిలేది కేవలం వాటి ఛాయలుమాత్రమేనా!....ఏదో తెలియని లీయనిబాధ,అనుభూతి మాత్రమేనా!.... అంతకంటే కావలసింది ఏదీ లేదనిపిస్తోందికూడాను....ఏమిటి నే నే దో విచ్చిగా మాట్లాడుతుంటే తొణకని కుండలా చిరునవ్వులు వెదజల్లుతున్నావ్!.... పోనీ ఇక నేనసలు మాట్లాడనులే !

"అదికాదు....ఏమిటి జీవితం మీదకు మరలిందీ నీ పరిశీలన అని చూస్తున్నాను" అంటున్నావా?....మరి ఇక దేనిని పరిశీలించను! తణతణ మూ మారుతూ; మార్పులో మబ్బులా మాయమవ కల్పిస్తూ ముందుకు తొలుకుపోతోందే.... ఈ వయసంలో మరణాన్నే మర్చిపోయేట్లు మైమరపిస్తోందే!.... ఇంతకళ్ళిక్కడిది ఈ జీవితానికి?.... మళ్ళీ చూశావా ఆడినంగసేవు ఆటలాడి, భగ్నపెట్టి, మరులు గొల్పి, జీవిని తనచేతిలో కీలుబొమ్మగా చేసుకొని, ఆ కారణంగా అంత మొందిస్తుందే దాని కుట్ర తెలిసికూడా జీవి ఎందుకు దాని గ్రహములో పడుతున్నాడు? జీవితం అంతమొందాక ఈ జీవితాలు భరాలు ఏమవుతాయి?

"ఏమీకాదు. జీవే లేనప్పుడు జీవితం కలిగిన అనుభవాలు మాత్రం ఎక్కడివి" అంటున్నావా!.... అయితే వాటిలో ఏమాత్రం సత్యంలేదా?

"అవి నావరకూ సత్యాలే....నా జీవితంవరకూ యథార్థమే....." మరి నీకో?

"అవి నా ఊహాగానపు పల్లవులు మాత్రమే." అయితే నేనూ?

"మధ్య నా ఊహల ఊడవు....." నీ మాటలకర్థం నాకెప్పటికైనా తెలిస్తే ఎంతబాగుండును!

# మద్యనిషేధాన్ని రద్దు చేయడం హానికరం

బి. సి. హెచ్. రంగారెడ్డి

[ప్రధాన కార్యదర్శి అ. ప్ర. మద్యనిషేధ సమితి]

ఇదియుద్ధకాలంగనుకా మన ఆలోచనలన్నీ దేశాన్ని శత్రువిముక్తం చెయ్యాలనే ధోరణులలోనే కొనసాగుతాయి. తప్పలేదు. అటువంటి పరిస్థితులలో కలిగిన ఆలోచనే మద్యపాన నిషేధాన్ని తొలగించాలన్నది. దీనివల్ల ప్రభుత్వానికి కోట్లాదిధనం ఆదాయంగా లభిస్తుందని, ఆ ధనంతో రక్షణ కార్యక్రమాన్ని పటుతరం చేసుకోవచ్చునని మనం అభిప్రాయ పడుతున్నది. ఈ అభిప్రాయమే తప్పు.

### మహత్తర చరిత్ర

స్వాతంత్ర్యానంతరం ఏర్పడిన ప్రజాప్రభుత్వాలు అసలు మద్యపాన నిషేధాన్ని అమలుపరచటానికి దాని వెనుక ఒక మహత్తర చరిత్ర వుంది ఆ చరిత్ర కారణంగానే అసలీ చట్టం వెనువెంటనే మన ప్రభుత్వాలు దృష్టినా కర్షించింది. స్వాతంత్ర్య సముపార్జనకు మనం అవలంబించిన పోరాట చరిత్రమే ఈ చరిత్ర. ఈ పోరాట దశలో గాంధీజీ నేతృత్వం క్రింద ప్రపంచ చరిత్రలో అత్యంత నూతనమైన అహింసాయుత విధానాన్నవలంబించాము.

ఈ అహింసా విధానమనగానే మానవుడు తన హక్కులను సాధించుకోవటానికి అవలంబించే అతి విశిష్టమైన పద్ధతిగా మానవజాతి వారు అంగీకరించారు. భారతీయులు తమ హక్కులను సాధించుకోవటానికి ఈ విశిష్ట మార్గాన్నవలంబించారు. ఇప్పుడేర్పడిన చైనా దురాక్రమణ సవాలునుకూడ ఆ విధంగానే పరిష్కరించటానికి శక్తివంచనలేని కృషి సాగిస్తున్నారు

వందలాది సంవత్సరాలపాటుఈ గడ్డ మీద పాదుకొన్న సామ్రాజ్యవాదాన్ని పెకలించటానికి మనం చేసిన కృషి ఇపుడు కొత్తగా అడుగిడనున్న సామ్రాజ్య వాదాన్ని ఎదిరించటానికి జేయవలసిన కృషిభిన్నమైనవిగా మనం భావించ నవసరంలేదు. ఇందులో రెండవది అతికఠినమైనదిగా అంచనా వేసే మొదటిదానికొఱకు మనం అవలంబించిన వైఖరులను విడనాడవలసిన అవసరం ఎంతమాత్రంకారదు.ఈ ప్రధాన సూత్రాన్ని మనం అవగాహన చేసుకొన గలిగితే సామ్రాజ్య వాదాన్ని పెకలించటానికి మనం అవలంబించిన పోరాటంలోనుంచి కావలసినన్ని అనుభవాలను వస్తుతః ఘట్టంలో పుపయోగించుకోవచ్చు, స్వరాజ్య పోరాటంలో కాళాలుతీరిన వ్యక్తులే ఇప్పుడూ జాతికి నాయకత్వం వహించి వున్నారు కనుక గత కాలపు అనుభవాలకై పుస్తకాలను తిరుగవేయ వలసిన అవసరం ఎంత మాత్రం లేదు.

### మహాత్ముని ఆదర్శం

సామ్రాజ్య వాదాన్ని బ్రిటిషువారించటానికి గాంధీ మహాత్ముడు మొట్ట మొదట భారత జాతిని సుశిక్షితంచేయటానికి పూనుకొన్నాడు. సుశిక్షితమైన జాతి ఎట్టి పరిమాణాలనైనవను అతి సునాయాసంగా ఎదుర్కొనగలదు. అందు కాయన నిర్మాణాత్మక కార్యక్రమాలు

(మిగతా 4వ పేజీలో)

# చైనాలో ప్రజల శోచనీయ స్థితి

సైనికరంగంలో అభివృద్ధి సాధించాలంటే, ఆర్థికరంగం వత్తాసు అవసరం. మన రక్షణ కృషి సమర్థంగా సాగాలంటే,తృతీయ పంచవర్షప్రణాళికను ద్వంద్వనీతికృతోత్సాహంతో అమలు జరపడం అతిముఖ్యమని ప్రధాన మంత్రి కూడా చెప్పారు.

చైనా యుద్ధధోరణివల్ల పర్యవసించే సవాలును ఎదుర్కొనేందుకు మనం పూర్తిగా సంసిద్ధపడాలంటే అందుకు వత్తాసునిచ్చే మన పరిశ్రమల ఉత్పత్తి శక్తిని సరళాశక్తిని మదింపు చేసుకోవడం అవసరం.

హిమాలయ పర్వత శ్రేణిలో అననుకూల పరిస్థితులలో చైనా హెచ్చుకాలం యుద్ధం చేయలేదను కోవడం ఆత్మవంచనా సదృశం. ఏమంటే శత్రుబలాన్ని తక్కువ అంచనా వేయరాదని ప్రాథమిక యుద్ధ సూత్రం హెచ్చరిస్తోంది.

చైనాలో వ్యవసాయార్థిక పరిస్థితులు యిక్కడ ప్రస్తావించబడుతున్నాయి. నరదలూ, అనావృష్టి మూలకంగా చైనాలో వ్యవసాయోత్పత్తి సుంటుపడింది. అందువల్ల కాటకాలూ, అంటువ్యాధులూ ప్రబలాయి. యుద్ధమూ అతి ప్రాచీనమైన భూ వ్యవస్థ సామాన్య ప్రజల జీవనాన్ని మరింత దుర్భరం చేశాయి. రమ నదీ జలాలను సద్వినియోగ పరుచుకు నేందుకు కమ్యూనిస్టులు ప్రయత్నించారు. కాని అది పెద్ద సమస్య కావడంవల్ల ఆ రంగంలోవిజయం సాధించాలంటే యింకా కొన్ని దశాబ్దాలు పడుతుంది. కమ్యూనిస్టుల భూసంస్కరణ కార్యక్రమాన్ని గ్రామస్వస్థీకరణ కార్యక్రమాన్నీ నిర్వహించారు. ఈ కార్యక్రమాలపై దేశ, విదేశాలలో పెద్ద తుఫానను తెలరేగింది.

1958లో బ్రహ్మాండమైన ముందంజ కార్యక్రమాన్ని ప్రారంభించేముందు. వ్యవసాయ రంగంలో తమ ఎత్తుగడ అమ చైనా కమ్యూనిస్టులు ఎలా రూపొందించు కున్నారో పరిశీలించడం అవసరం, అభివృద్ధి చెందుతున్న దేశాలలో వ్యవసాయమూ, పరిశ్రమలూ ఆర్థిక ప్రగతికి రెండు ప్రధాన సాధనాలు. చైనా కమ్యూనిస్టులు మహత్తరమైన సైనిక శక్తిని నిర్మించుకోవాలనే దురాశతో భారీ పరిశ్రమలపై అత్యధిక శ్రద్ధప్రదర్శించారు. అయితే ప్రారంభ దశలో వ్యవసాయాభివృద్ధిని ప్రధాన మన్న సిద్ధాంతాన్ని కూడా అంగీకరించారు.

వ్యవసాయరంగం ప్రాధాన్యతను మావ్ త్సేటుంగ్ 1938లోనే గుర్తించారు. కమ్యూనిస్టు పార్టీ సైద్ధాంతికుడూ ప్రస్తుత చైనా అధ్యక్షుడూ అయిన లియోషావ్-చి యీ విషయాన్ని 1950లో పునరుద్ఘాటించారు. వ్యవసాయ సంస్కరణల చట్టాన్ని అమలు జరుపడానికి కొద్దిరోజులముందు అయన ప్రసంగిస్తూ భూముల పునఃసంపిణీ కార్యక్రమంవల్ల సాంఘిక న్యాయం జరుగుతుందని స్పష్టంచేశారు. అయితే, ఆ సంస్కరణల ప్రధాన లక్ష్యం వ్యవసాయోత్పత్తిని పెంపొందించడం, పారిశ్రామికీకరణ కార్యక్రమాన్ని పటిష్టమైన ఆర్థిక ప్రాతిపదికను ఏర్పరచడమూను.

### లక్షలాది భూస్వాములకు మరణదండన

చైనా భూఉద్యమంలో వ్యవసాయ సంస్కరణల చట్టం ద్వితీయ దశ మొదటి దశలో రైతులకు తిండిలేకుండా, అహారవదాలను దాచారని, రైతు కుటుంబాల స్త్రీలను మానభంగం చేశారనీ, చాలా హత్యలు చేశారనీ-యిలా వివిధనేరాలక్రింద భూస్వాములపై బహిరంగ విచారణ జరిపారు. తమ్ము తాము రక్షించుకునేందుకుయిక్కట్టి అవకాశమూలేక, పైగా న్యాయం జరుగుతుందన్న నమ్మకం లేక, వారు తమనేరాన్ని అంగీకరించి, మృత్యువాత పడ్డారు. అలామరణశిక్ష పొందిన వారి సంఖ్య 30 లక్షలని అధికార అంచనా. కాని వారి సంఖ్య దాదాపు ఒక కోటి వుంటుందనీ, విదేశ పరిశీలకులు అంచనా. తక్కిన భూస్వాములు కూడా భూములులేని వ్యవసాయ కార్మికులుగా మార్చి వేయబడ్డారు. చైనా భూసంస్కరణల ఉద్యమం విఫలమవడానికి ప్రజల అసంతృప్తి ఒక కారణం.

### క్షణికమైన సాంఘిక న్యాయం

భూస్వాములవద్ద నుంచి ప్రభుత్వం స్వాధీన పరుచుకున్న భూముల పంపిణీ ఫలితంగా దాదాపు 50 కోట్ల మంది రైతులు లాభం పొందారు. సగటున వారిలో ఒక్కొక్కరికి ఎకరంలో మూడో వంతు భూమి వచ్చింది. ఈ స్వల్ప భూమికే వారు ఉప్పొంగిపోయారు. కాని ఆ సంతోషం ఎన్నాళ్ళో నిలవలేదు ఏమంటే రెండు సంవత్సరాలలోనే అంటె, 1952లో యివి మరీ చిన్న చిన్న భూకమతాలుగా వున్నాయని ప్రభుత్వం భావించి, వారి వద్దనుంచి ఆ భూములను తిరిగి తీసుకుని భూసంస్కరణోద్యమంలోతృతీయ దశను అంటే సహకార వ్యవసాయ విధానాన్ని ప్రవేశపెట్టింది. ఆ తర